




# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 9 సంచిక : 260

పేజీలు : 4 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

ఆదివారం 1 మార్చి 2026


## సంక్షేమ పథకాలే పేదలకు ఆసరా

- సుపరిపాలన- ప్రజారోగ్యానికి తొలి ప్రాధాన్యం
- కర్నూలులో స్టేట్ కాన్సర్ ఇనిస్టిట్యూట్ ఏర్పాటు
- మూడేళ్లలో ఉత్తరాంధ్ర ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి
- గత పాలనలో ప్రజలకే కాదు దేవుడికీ ద్రోహం
- విజయనగరం జిల్లా చీపురుపల్లి ప్రజా వేదిక సభలో సీఎం చంద్రబాబు





**విజయనగరం, కలంకౌంటర్ :** రాష్ట్రంలో ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని కాన్సర్ నివారణకు హెచ్ పీవీ వ్యాక్సిన్ సహా అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. భవిష్యత్తులో కాన్సర్ సోకకుండా 15 ఏళ్ల లోపు బాలికలంతా విధిగా హెచ్ పీవీ టీకాలు వేయించుకోవాలని పిలుపునిచ్చారు. విజయనగరం జిల్లా చీపురుపల్లి నియోజకవర్గం రావి వలసలో హెచ్ పీవీ వ్యాక్సినేషన్ , పేదల సేవల కార్యక్రమాల్లో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. అనంతరం ప్రజా వేదిక సభకు హాజరై ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఆడబిడ్డలు సర్వై కల్, బ్రెస్ట్ క్యాన్సర్ బారిన పడకుండా రక్షించేందుకు దేశ వ్యాప్తంగా హెచ్ పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమానికి ప్రధాని మోదీ శ్రీకారం చుట్టారు. నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ వల్లే ప్రపంచవ్యాప్తంగా 74 శాతం మ-రణాలు సంభవిస్తున్నాయి. దేశంలో ఇవి 63 శాతం ఉండగా మన రాష్ట్రంలో 68 శాతంగా ఉన్నాయి. ఏపీలో క్యాన్సర్ కేసులు 2021లో 29,379 నుంచి 2025కి 32,657కు పెరిగాయి. క్యాన్సర్ కేసుల్లో సుమారు 65 శాతం మహిళల్లో నమోదవుతున్నాయి. బ్రెస్ట్, సర్వై కల్ వంటి క్యాన్సర్లు మహిళల్లో అధికంగా ఉంటే, పురుషుల్లో నోటి క్యాన్సర్ ఎక్కువగా వస్తోంది. సర్వైకల్ క్యాన్సర్ రాష్ట్రంలో ప్రధాన సమస్యగా మారింది. ప్రతీ లక్ష మంది మహిళల్లో 15 నుంచి 20 మంది సర్వై కల్ క్యాన్సర్ బారిన పడుతున్నారు. ఈ వ్యాక్సిన్ కు రూ.4 వేలు ఖర్చవుతుంది. ప్రజారోగ్యం దృష్ట్యా ప్రభుత్వం ఉచితంగా అందిస్తోంది. 3.45 లక్షల బాలికల వ్యాక్సినేషన్ కోసం రూ.14.11 కోట్లు వ్యయం చేస్తున్నాం. రాష్ట్రంలో 15 ఏళ్ల లోపు వయసున్న బాలికలు 3,45,377 ఉండగా, విజయనగరం జిల్లాలో 11,989 బాలికలున్నారు. వ్యాక్సినేషన్ కోసం రాష్ట్రంలో 1,645 కోల్డ్ చైన్ పాయింట్లు ఏర్పాటు చేసి 16,912 సిబ్బందిని నియమించామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

**లక్షలో 18 మంది క్యాన్సర్ బారిన..** ప్రపంచ ఆరోగ్య సంస్థ సర్వైకల్ క్యాన్సర్ కట్టడికి 90--70--90 వ్యూహాన్ని రూపొందించిందని ముఖ్యమంత్రి చెప్పారు. మనదేశంతో పాటు జాంబియా, సౌత్ ఆఫ్రికా, ఇండోనేషియా దేశాల్లో క్యాన్సర్ ఎక్కువగా ఉంటోంది. మన దేశంలో లక్షలో 18 మందికి క్యాన్సర్ సోకుతోంది. క్యాన్సర్ కలుషిత వాతావరణంతో పాటు మన అలవాట్లే దీనికి ప్రధాన కారణం. సర్వైకల్ క్యాన్సర్ నివారణకు 90 శాతం మంది పిల్లలకు వ్యాక్సిన్ ఇవ్వాలి. ఒకసారి డోస్ తీసుకుంటే రక్షణ పొందవచ్చు. ఈ టీకాలు ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, జిల్లా ఆస్పత్రులు ఇతర ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఉచితంగా వేస్తారు.

## ఉత్తరాంధ్ర పారిశ్రామికాభివృద్ధిలో బ్లూ జెట్ హెల్త్ కేర్ పరిశ్రమ మైలురాయి

- ప్రకటనలకే పరిమితం కాకుండా పరిశ్రమల గ్రౌండింగ్ కు ప్రాధాన్యత
- బ్లూ జెట్ ద్వారా రూ.2,300 కోట్ల పెట్టుబడి, 2వేల మందికి ఉద్యోగాల కల్పన
- ఎకనామిక్ హబ్ గా ఉత్తరాంధ్ర
- దేశంలో ప్రముఖ ఔషధ తయారీ రాష్ట్రాలలో ఒకటిగా ఏపీని తీర్చిదిద్దుతాం
- అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో బ్లూ జెట్ హెల్త్ కేర్ యూనిట్ కు శంస్థాపన కార్యక్రమంలో మంత్రి లోకేష్





**అనకాపల్లి,కలంకౌంటర్ :** ఉత్తరాంధ్ర పారిశ్రామికాభివృద్ధిలో బ్లూ జెట్ హెల్త్ కేర్ పరిశ్రమ ఏర్పాటు మైలురాయి అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం సీతపాలెం వద్ద ఇండస్ట్రియల్ పార్క్ లో ప్రముఖ ఫార్మా సంస్థ బ్లూ జెట్ హెల్త్ కేర్ (Blue Jet Healthcare Limited (BJHL) యూనిట్ కు శంకుస్థాపన చేసిన చేసిన అనంతరం నిర్వహించిన సభలో మంత్రి మాట్లాడుతూ.. అనకాపల్లి జిల్లా రాంబిల్లి ఇండస్ట్రియల్ పార్క్‌లో బ్లూ జెట్ హెల్త్‌కేర్ గ్రీన్‌ఫీల్డ్ ఔషధ తయారీ యూనిట్‌కు భూమిపూజ కార్యక్రమంలో పాల్గొనడం నాకు ఎంతో ఆనందంగా ఉంది. ఈ ప్రాజెక్ట్ ఉత్తరాంధ్ర పారిశ్రామికాభివృద్ధిలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తూ.. ఆధునిక ఫార్మాస్యూటికల్ తయారీలో ఆంధ్రప్రదేశ్‌ను కీలక గమ్యస్థానంగా మరింత బలపరుస్తోంది. ఆంధ్రప్రదేశ్ లో ఎందుకు పెట్టుబడులు పెట్టాలో మూడు బలమైన కారణాలు ఉన్నాయి. మొదటిది స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్. ఒక్కసారి మాతో ఒప్పందం చేసుకున్న తర్వాత అది మీ ప్రాజెక్ట్ కాదు.. మా సొంత ప్రాజెక్ట్ గా భావిస్తాం. పెట్టుబడిదారులను బయటి వ్యక్తులుగా కాదు, అభివృద్ధి భాగస్వాములుగా చూస్తాం.

**మాట ఇస్తే నిలబెట్టుకుంటాం..** రెండో కారణం.. విశ్వసనీయత, ప్రపంచ పెట్టుబడిదారుల నమ్మకం. మా గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారి నాయకత్వానికి దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా విశ్వసనీయత ఉంది. ఆంధ్రప్రదేశ్ మాట ఇస్తే నిలబెట్టుకుంటుంది అని పెట్టుబడిదారులు నమ్ముతున్నారు. అదే మా అతి పెద్ద బలం. మూడోది డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ సర్కా ర్. రాష్ట్రంలో, కేంద్రంలో బలమైన నాయకత్వంతో ఆంధ్రప్రదేశ్ వేగంగా, స్థిరత్వంతో, వ్యూహాత్మక స్పష్టతతో ముందుకు సాగుతోంది. ఈ సమన్వయం ప్రాజెక్టులు కాగితాలపై మాత్రమే కాకుండా, గ్రౌండింగ్ కు దోహదపడుతోంది. ప్రతి విజయవంతమైన ప్రాజెక్టు వెనుక, ప్రతి పరిశ్రమల వెనుక, ప్రతి ఉద్యోగం వెనుక ఒక మానవ కథ ఉంటుంది. గతేడాది నా సొంత నియోజకవర్గమైన మంగళగిరికి చెందిన వేణుబాబు నన్ను కలుసుకున్నారు. అది కేవలం అధికారిక సమావేశం కాదు.. ఆశతో నిండిన సంభాషణ. ఆయన బ్లూ జెట్ హెల్త్‌కేర్ సంస్థ సీనియర్ అధికారిగా మాత్రమే కాకుండా, ఏపీకి చెందిన వ్యక్తిలా మాట్లాడారు. దేశవ్యాప్తంగా విస్తరణ ప్రణాళికలు ఉన్నాయని చెప్పి.. ఎందుకు మన రాష్ట్రం కాదు? మన ప్రజలకు అవకాశాలు ఎందుకు సృష్టించకూడదు అని ప్రశ్నించారు. ఆ భావనే ఈ ప్రాజెక్టుకు ప్రేరణ అయింది. ఆయన ఆసక్తి వ్యక్తం చేసిన వెంటనే, దాన్ని సాధారణ ప్రతిపాదనగా కాకుండా, పెట్టుబడిని స్వదేశానికి తీసుకురావడానికి ఒక అవకాశంగా చూశాం.






# చిన్నారులతో చంద్రబాబు









**చీపురుపల్లి,కలంకౌంటర్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజయనగరం జిల్లా, చీపురుపల్లి నియోజకవర్గంలో శనివారం పర్యటించారు. చీపురుపల్లిలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో రాష్ట్ర వ్యాప్తంగా 14 ఏళ్ల వయసు బాలికలకు అందించే హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో సీఎం చంద్రబాబు ముచ్చటించారు. అనంతరం ఆసుపత్రి ప్రాంగణాన్ని పరిశీలించి పరిశుభ్రతపై పలు ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు సత్యకుమార్ యాదవ్, వి అనిత, శ్రీనివాస్, ఎంపీ అప్పలనాయుడు, ఎమ్మెల్యే కళావెంకట్రావు, కలెక్టర్, వైద్యారోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు.







చీపురుపల్లి నియోజకవర్గం, రావివలసలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి స్వాగతం పలికిన మంత్రులు, ఎమ్మెల్యేలు, కూటమి నేతలు, అధికారులు
-చీపురుపల్లి,కలంకౌంటర్ :



# సిఎస్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన జి.సాయి ప్రసాద్







**అమరావతి,కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా జి.సాయి ప్రసాద్ శనివారం ఎపి సచివాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు.ఇప్పటి వరకు సిఎస్ గా పని చేసిన కె.విజయానంద్ శనివారం పదవీ విరమణ చేస్తుండడంతో ఆయన నుండి సాయి ప్రసాద్ సిఎస్ గా బాధ్యతలు స్వీకరించారు.ముందుగా తిరుమల తిరుపతి దేవస్థానం మరియు విజయవాడ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానాల వేద పండితుల ఆశీర్వచనాల మధ్య ప్రత్యేక పూజా కార్యక్రమం అనంతరం ఉ.11.33 గం.లకు సిఎస్ గా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు ఎస్.ఎస్.రావత్, యం.టి.కృష్ణ బాబు,ఎక్స్ అఫిషియో స్పషల్ సిఎస్ బి.రాజశేఖర్ తదితర ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు శ్యామల రావు,ముఖేశ్ కుమార్ మీనా,కాంతి లాల్ దండే తదితర ముఖ్య కార్యదర్శులు, ఎస్.సత్యనారాయణ, ఎంఎం నాయక్,ప్రతిభాదేవి తదితర కార్యదర్శులు,వివిధ శాఖాధిపతులు,రాష్ట్ర సచివాలయం సహా వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు సిఎస్ కు పుష్పగుచ్చాలు అందించి శుభా కాంక్షలు తెలిపారు.అలాగే రాష్ట్ర 20 సూత్రాల కార్యక్రమం అమలు చైర్మన్ లంకా దినకర్ సహా వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు శుభాకాంక్షలు తెలిపారు.ఇంకా వివిధ శాఖల అధికారులు,ఉద్యోగులు సిఎస్ సాయి ప్రసాద్ కు శుభా కాంక్షలు తెలిపారు. 1991 ఐఏఎస్ బ్యాచ్ ఎపి క్యాడర్ కు చెందిన సాయి ప్రసాద్ ఎంటెక్ పట్టభద్రులు కాగా 1991 సెప్టెంబరు 15న ఐఏఎస్ కు ఎంపికై 1992 జూన్ నుండి 1993 మే వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వరంగల్ అసిస్టెంట్ కలక్టర్ గా పని చేశారు.అనంతరం 1993 సెప్టెంబరు నుండి 1995 ఏప్రిల్ వరకు పాడేరు అసిస్టెంట్ కలక్టర్ గా,1995 ఆగస్టు నుండి 1997 మార్చి వరకు గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ గా పని చేశారు.అనంతరం 1997 మే నుండి 1998 ఆగస్టు వరకు కడప జాయింట్ కలక్టర్ గా,2000 జూలై నుండి 2003 జూన్ వరకూ కర్నూల్ కలక్టర్ గా, 2003 జూన్ నుండి 2003 అక్టోబరు వరకు చిత్తూరు జిల్లా కలక్టర్ గాప పనిచేశారు.2003 అక్టోబరు నుండి 2004 ఆగస్టు వరకు ఎపి ట్రాన్సుకో జెఎండిగా,2004 ఆగస్టు నుండి 2006 మే వరకు ఇపిడిపిసిఎల్ సిఎండిగా,2006 మే నుండి 2010 ఫిబ్రవరి వరకు ఎపి సిపిడిసిఎల్ సిఎండిగా పని చేశారు.2010 ఫిబ్రవరి నుండి 2011 అక్టోబరు వరకు ఎపి హౌసింగ్ బోర్డు వైస్ చైర్మన్ గా పని చేశారు. అనంతరం 2011 అక్టోబరు నుండి 2014 జూన్ వరకు కేంద్ర ప్రభుత్వ ఇంధన శాఖ సంయుక్త కార్యదర్శిగా పనిచేశారు.తదుపరి 2014 జూన్ నుండి 2016 ఫిబ్రవరి వరకు సియం కార్యదర్శిగా,2016 ఫిబ్రవరి నుండి 2019 మే వరకు సియం ముఖ్య కార్యదర్శిగా పని చేశారు. తదుపరి 2020 జనవరి నుండి 2022 ఫిబ్రవరి వరకు ఎపి సోలార్ పవర్ కార్పొరేషన్ ప్రవేట్ లిమిటెడ్ కు సిఎండి గాను మరియు ఇంధన శాఖ ఎక్స్ అఫిషియో ప్రిన్సిపల్ సెక్రటరీగాను పని చేశారు. అనంతరం 2022 ఫిబ్రవరి నుండి 2024 జూన్ వరకు సిసిఎల్ఏగా పనిచేశారు. తదుపరి 2024 జూన్ నుండి 2025 జనవరి జలవరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా, సిఎం ఎక్స్ అఫిషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తూ ప్రస్తుతం సిఎస్ గా పదవీ బాధ్యతలు స్వీకరించారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాగిత



**బంటుమిల్లి,కలంకౌంటర్ :** నిరుపేదల ఆరోగ్య భద్రతకు ముఖ్యమంత్రి సహాయ నిధి (CM-RF) ఎంతగానో దోహదపడుతుందని పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్అన్నారు. శనివారం బంటుమిల్లి మండలంలో 16మంది లబ్ధిదారులకు రూ. 6 లక్షల 60 వేల 868 రూపాయల విలువైనజవీ=ఖీ చెక్కులను ఎమ్మెల్యే కా గీత కృష్ణ ప్రసాద్ స్వయంగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని CMRF చెక్కులను పంపిణీ చేశారు. మండలంలోని బంటుమిల్లి ములపర్రు చోరంపూడి, మల్లంపూడి అత్తమూరు కంచడం తదితర గ్రామాలలో కాగిత ముఖ్యమంత్రి సహాయని చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ.. ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్యం చేయించుకోలేని స్థితిలో ఉన్న వారికి ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు.ఈ విడతలో పెడన నియోజకవర్గం (CMRF, LOC) 46 మందికి 43,95,309 లక్షలు అర్హులైన లబ్ధిదారులకు అందించడం జరిగిందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు చేరేలా కృషి చేస్తామని చెప్పారు., ఆపద కాలంలో ముఖ్యమంత్రి సహాయ నిధిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, గ్రామస్తులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ జాన్స్ హై స్కూల్ లోజాతీయ సైన్స్ దినోత్సవం



**బంటుమిల్లి,కలంకౌంటర్ :** బంటుమిల్లి పట్టణం లోని సెయింట్ జాన్స్ ఇఎం హైస్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. భారతీ-య భౌతిక శాస్త్రవేత్త సర్ సి వి రామన్ 1928 ఫిబ్రవరి 28 న ప్రపంచ ప్రసిద్ధమైన రామన్ ఎఫెక్ట్ ను కనుగొన్నారు ఈ గొప్ప ఆవిష్కరణకు గుర్తుగా మరియు ఆయన సాధించిన విజయానికి గౌరవంగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28వ తేదీన సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటున్నామను పాఠశాల డైరెక్టర్ సాబుజాన్ అన్నారు. సైన్స్ దినోత్సవ సందర్భంగా స్కూల్లో సైన్స్ ఎగ్జిబిషన్ ని ప్రారంభించారు. సర్ సి వి రామన్ చిత్ర పటానికి స్కూల్ డైరెక్టర్ సాబుజాన్ , హెడ్ మిస్ట్రెస్ ఝాన్సీ సా బు పూలమాలవేసి నివాళులర్పించారు. సైన్స్ పై క్విజ్ ప్రోగ్రాం నిర్వహించి, క్విజ్ లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ సైన్స్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆలోచింపజేసిన సైన్స్ ఎగ్జిబిషన్లు





**మచిలీపట్నం,కలంకౌంటర్ :** సైన్స్ డే సందర్భంగా నగరంలోని పలు విద్యాసంస్థల్లో ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్లు విద్యార్థులను ఆలోచింపజేశాయి ఆయా విద్యాసంస్థల్లోని విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ఎగ్జిబిట్లు ఆకట్టుకున్నాయి ఆలోచింపజేశాయి. నగరంలోని జవ్వారుపేటలో ఉన్న శ్రీ వెంకటేశ్వర ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్లో విద్యార్థులు దాదాపు 200 ఎగ్జిబిట్లను ప్రదర్శించారు వీటిలో ముఖ్యంగా సైన్సు సాంకేతిక ఆహార పర్యావరణ పరిరక్షణ ఏఐ రోబోటిక్ టైమ్ అండ్ డిస్టెన్స్ మిషన్ వంటి ప్రాజెక్టులు విద్యార్థులను ఆలోచింపజేశాయి .ఈ సైన్స్ ఎగ్జిబిషన్ను హిందూ అనుబంధ విద్యా సంస్థల కమిటీ సభ్యులు దింటకుర్తి ప్రసాద్ డైరెక్టర్ డాక్టర్ టి అన్నపూర్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత అధునాతన యుగంలో సైన్స్ కు మరింత ప్రాధాన్యత పెరిగిందని విద్యార్థుల్లో సైన్స్ పట్ల అవగాహన పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయి అన్నారు .అలాగే స్కూల్లో ఎల్కేజీ యూకేజీ చదువుతున్న చిన్నారులతో ఎక్స్ ప్రొసీవ్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ ల్యాబ్ ఈ ఈ ఎల్ ఎల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు పలు పళ్ళు కాయలు కూరగాయలు తదితర వేషధారణలో వాటి ప్రాధాన్యతను ఇంగ్లీషులో వివరించారు. ప్రదర్శన ఇచ్చిన విద్యార్థులను స్కూల్ ప్రిన్సిపల్ ఎం సత్యనారాయణ అభినందించారు .

# 19 కోట్లతో కందుకూరు శివారు ప్రాంతాలకు తాగునీరు - ఎంఎల్ ఏ ఇంటూరి

- టెండర్లు పూర్తి - త్వరలోనే పనులు మొదలు
- ప్రతి ఇంటికీ సంక్షేమం - కూటమి ప్రభుత్వ లక్ష్యం
- ప్రజాసేవలో చంద్రబాబు నిరంతర శ్రామికుడు
- అయినా వైసీపీ విమర్శలు దారుణం
- ఆ పార్టీనేతల వ్యవహారశైలిలో ఇంకా మార్పు రాలేదు



**కందుకూరు, కలంకౌంటర్ :** మున్సిపాలిటీ పరిధిలోని శివారు ప్రాంతాలలో తాగునీటి సరఫరా కోసం అమృత్ 2.0 పథకం ద్వారా 19 కోట్ల రూపాయలతో త్వరలో పనులు ప్రారంభం కాబోతున్నట్లు కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు వెల్లడించారు. అందుకు సంబంధించి టెండర్లు కూడా పూర్తయ్యాయని తెలిపారు. పోతురాజుమిట్ట ప్రాంతంలో తాగునీటి సమస్య పరిష్కారానికి ఇక్కడే ఓవర్ హెడ్ ట్యాంక్ ఏర్పాటు అయ్యేలా చర్యలు తీసుకుంటానని చెప్పారు. ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా, కందుకూరు పట్టణంలోని 12వ వార్డు పోతురాజుమిట్ట ప్రాంతంలో ఎమ్మెల్యే నాగేశ్వరరావు శనివారం పింఛన్లు పంపిణీ చేశారు. దాదాపు 25 మంది లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి స్వయంగా పింఛన్ల మొత్తాన్ని అందజేశారు. వార్డులో ఎలాంటి సమస్యలు ఉన్నాయి, ప్రతిరోజు చెత్తను క్లియర్ చేస్తున్నారా, సైడ్ కాలవలు ఎన్ని రోజులకు ఒకసారి శుభ్రం చేస్తున్నారు, ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా... అంటూ స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ మార్చి ఒకటవ తేదీ ఆదివారం కావడంతో, ఒకరోజు ముందుగానే పింఛన్లను అందిస్తున్నట్లు తెలిపారు. లబ్ధిదారుల కళ్ళల్లో సంతోషాన్ని చూస్తున్నానని, వారి ఆశీస్సులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు , కూటమి ప్రభుత్వంపై మెండుగా ఉన్నాయని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి పింఛన్ ఏడాదికి 250 రూపాయలు చొప్పున మాత్రమే పెంచిన విషయాన్ని ఎమ్మెల్యే గుర్తుచేస్తూ.... కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచినట్లు తెలిపారు. దివ్యాంగులు పింఛన్ 3 నుంచి 6 వేలకు, శాశ్వత వైకల్యం ఉన్నవారి పింఛన్ 15వేల రూపాయలకు పెంచడం పట్ల ఆయా కుటుంబాలు సంతోషంగా ఉన్నాయని నాగేశ్వరరావు అన్నారు. అభివృద్ధి సంక్షేమాన్ని జోడెద్ల సవారిలాగా చంద్రబాబునాయుడు ముందుకు తీసుకు వెళుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షుడు మోసంగి ప్రసాద్, పార్టీ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి శ్రీనివాసరావు, చిలకపాటి మధు, పోకూరి రాంబాబు, చదలవాడ కొండయ్య, షేక్ రూబీ, వడ్డేళ్ళ రవిచంద్ర, కల్లూరి శైలజ, పువ్వాడి మౌనిక, షేక్ సలాం, భాష, కొత్తూరు వెంకట సుధాకర్, మురారి శెట్టి వెంకట సుధీర్, తానికొండ శ్రీను, అన్ని వార్డుల అధ్యక్షులు, అనుబంధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# అందరికీ విద్య అదే ఆ(శా)యన ఆశయం...

- ప్రతినెలా ప్రోత్సాహ బహుమతులు అభినందనీయం..
- ప్రముఖ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** విద్య అనేది అందరికీ అందాలనే ఆశయం చాలా గొప్పదని మాజీ అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శాయన సుశీలరావు ఆశయం అదేనని ప్రముఖ న్యాయవాది మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ అన్నారు శనివారం లంకి శెట్టి బాలాజీ ఫ్రెండ్ సర్కిల్ కార్యాలయంలో శాయన వీరభద్రయ్య - వీర రాఘవమ్మ సేవాసమితి ఆధ్వర్యంలో ఇరువురు విద్యార్థులకు ప్రోత్సాహక నగదు10,000 బహుమతులు అందజేశారు . వీరిలో ఒకరు స్థానిక ఎస్వీ పబ్లిక్ స్కూల్లో ఎనిమిదో తరగతి చదువుతున్న మోహిత్ రాఘవ కాగా మరో విద్యార్థిని లేడి యాంప్తిల్ కళాశాలలో ఇంటర్ చదువుతున్న బాల భద్ర రాజేశ్వరి అని తెలిపారు. వీరి ఇరువురికి ప్రోత్సాహక నగదు10,000 తో పాటు బాలాజీ ఫ్రెండ్ సర్కిల్ ద్వారా విద్యార్థులకు పుస్తకాలు ,పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ అందరికీ విద్య అందాలనే శాయన సుశీలరావు ఆశయం చాలా గొప్పదన్నారు. ఇందుకోసం ఆయన తన తల్లిదండ్రులు పేరుమీద సేవా సమితి ఏర్పాటు చేసి నాలుగైదేళ్లుగా ప్రతినెలా ఈ ప్రోత్సాహక బహుమతులు అందించడం హర్షణీయమన్నారు. చదువు కోసం ఆయన చేస్తున్న సేవను ఆదర్శంగా గుర్తించాలన్నారు. తల్లిదండ్రుల ఆశయాలను అమలు చేస్తూ ప్రతిభ గల పేద విద్యార్థులకు సాయం చేయడం ఎంతో అభినందనీయమన్నారు. రిటైర్డ్ అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శాయన సుశీలరావు మాట్లాడుతూ చదువు మనిషి జీవితంలో వెలుగు నింపుతుందన్నారు. ఆ వెలుగు కోసం విద్యార్థులు నిరంతరం శ్రమించాలన్నారు. అందరూ విద్యావంతుల కావాలనే తన తండ్రి ఆశయ సాధన కోసం తాను ప్రతినెలా ఈ ప్రోత్సాహక బహుమతులు అందిస్తున్నామన్నారు. సమాజ వికాసానికి చదువు ఎంతగానో తోడ్పడుతుందన్నారు. ఆ చదువు ఎవరికి అందని ద్రాక్ష కాకూడదన్నారు. ఆ తలంపుతోనే ప్రతిభగల విద్యార్థులను తాము ప్రోత్సహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లంకిశెట్టి వనజ తదితరులు పాల్గొన్నారు.




Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com